

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 27 మే 2025 | 8 పేజీలు + 8పేజీల ప్రత్యేక అనుబంధం

కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ఈనెల 27 నుండి 29వరకు కడపలో టిడిపి మహానాడు జరుగుతున్న నేపధ్యంలో జిల్లా ప్రజల ఆకాంక్ష కడపలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదీన బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఈ మహానాడులో ప్రకటించాలని ఆయన కోరారు. స్పష్టమైన హామీ ఇవ్వకపోతే కడప ఉక్కు- ఆంధ్రులహక్కు అనే నినాదం తో మరల జిల్లా నిరుద్యోగులు ఉక్కు పరిశ్రమ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు,విద్యార్థి,యువజన సంఘాల ను కలుపుకొని రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా దశల వారీ పోరాటాలకు సిద్ధమవుతారనీ ఆయన హెచ్చరించారు.

కబ్జాలకు నిలయం గూడెం చెరువు

మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు:సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణానికి సమీపంలో ఉన్నటువంటి గూడెంచెరువు గ్రామంలో ప్రభుత్వ భూములు కొంతమంది భూ బకాసురులు స్వాధీనం చేసుకొని నిర్మాణాలు చేపడుతున్న అధికార యంత్రాంగం కళ్ళుండి గుడ్డివాడీలా వ్యవహరించడం దుర్మార్గమని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆర్డిఓ కార్యాలయం సమీపంలో విలేకరులతో మాట్లాడుతూ గూడెం చెరువు లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు అనేక మంది కబ్జా చేసి ఉన్నారని. వారి పైన చర్యలు తీసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని సిపిఐగా అనేక సందర్భాలలో రెవెన్యూ అధికారులను కోరిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. .ఈ సమావేశంలో కృష్ణ, వెంకటరమణ,మధు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ప్రాంత ద్రోహి వైయస్ జగన్

కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి కూడా రాయలసీమ ప్రాంతం అభివృద్ధి పై శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యం వహించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన కడపలో జరగబోయే మహానాడు బహిరంగ సభకు అత్యధిక మందితో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమకు కేవలం టెంకాయలు కొట్టడానికే పరిమితమయ్యారే తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. అనంతరం మహానాడు పోస్టర్లను, టీ షర్ట్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యూత్ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడు పండ్లు తింటే షుగర్ దూరం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : నేరేడు పండ్లు తింటే షుగర్ దూరం అవుతుందని, ప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నేరేడు పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో ఉండే విటమిన్ సి వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. అయితే నేరేడు పండ్లను అధికంగా తినడం వల్ల జ్వరం, గొంతు సమస్యలు వస్తాయి. శ్వాస సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రేపటి నుండి శ్రీ మాతమ్మ తల్లి తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : ఈనెల 28 బుధవారం నుండి పెద్ద మాదిగపల్లెలో వెలసి ఉన్న శ్రీ మాతమ్మ తల్లి జాతర ఉత్సవాలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఉదయం అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రికి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో మేళ తాళాలు బాణా సంచా కాలుస్తూ గ్రామంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని 29వ తేదీ ఉదయం గావు పట్టుట, పుట్ట బంగారు తెచ్చి పూజించడంతో పాటు పొంగు పాలు తెచ్చి పొంగ పెట్టడం, సిద్దులకు ఒక్కపొద్దు ప్రత్యేక పూజలు, మొక్కుబడుల్లో భాగంగా రాత్రికి డప్పు వాయిద్యాలతో కోలాటాలతో బాణసంచా కాలుస్తూ రంగురంగుల విద్యుత్ అలంకరణతో చాందిని బండ్లు కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణచేస్తారు. అనంతరం ఉదయం బోనాల కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ నిర్వహకులు గ్రామ పెద్దలు తెలిపారు.

మా పొలాల వద్దకు వెళ్లేందుకు దారి చూపండి మహాప్రభో....

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : పూర్వీకుల నుండి మా పొలాల వద్దకు వెళ్లే కాలిబాట బండ్లబాటను మూసివేయడంతో పొలాలను సాగు చేసుకునేందుకు దారి లేక బీళ్ళుగా పెట్టి గత ఐదు సంవత్సరాలుగా కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరగడమే కాకుండా 2020 సంవత్సరం 2022 సంవత్సరంలో రెండుసార్లు అప్పట్లో స్పందన కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేసిన మా సమస్య పరిష్కారం కాలేదంటూ అన్నమయ్య జిల్లా పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లి,అగ్రహారం కు చెందిన బండ్ల నాగేశ్వరి,కట్టెల గంగయ్య,కే.నాగిరెడ్డితో పాటు మరి కొంతమంది గ్రామస్తులు కలిసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి మా పొలాల వద్దకు దారి చూపండి మహాప్రభో అంటూ వేడుకున్నారు.ఫిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం,కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లె,అగ్రహారం లకు చెందిన రైతులకు కుర్నూతల గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 4,5,6,13,7,6,8,9,10 సర్వే నెంబర్లలో సుమారు 50 ఎకరాలు పైగా భూములు ఉన్నాయి.గ్రామానికి అర్థ కిలో మీటర్ దూరంలో ఉన్న పొలాల వద్దకు రైతులు పూర్వకాలం నుండి కాలిబాటన,బండ్లబాటన వెళ్లి పంటలు సాగు చేసుకునేవారు.అయితే 5 సంవత్సరాల క్రితం ఆ రైతుల పొలాలకు సమీపంలోని వేరే రైతుల పొలాలను కుర్నూతల గ్రామం దెయ్యాలవాండ్లపల్లికి చెందిన బాబా ఫక్రుద్దీన్,మల్లి అనే ఇరువురు వ్యక్తులు కొనుగోలు చేశారు.వారు అంతటితో ఆగకుండా బండ్ల నాగేశ్వరి,కట్టెల గంగయ్య,నాగిరెడ్డి తదితర రైతుల పొలాలను కూడా తమకు విక్రయించాలని చెప్పడంతో అందుకు ఆ రైతులు నిరాకరించారు.దీంతో మనుసులో కక్ష పెట్టుకున్న బాబా ఫక్రుద్దీన్,మల్లి అనే ఇరువురు వ్యక్తులు పూర్వకాలము నుండి ఆ రైతుల పొలాల వద్దకు వెళ్లే కాలిబాటను,బండ్లబాటను మూసి వేయడంతో పొలాల వద్దకు వెళ్లేందుకు దారి లేక గత 5 సంవత్సరాలుగా పంటల సాగు లేక,పొలాలన్నీ బీళ్ళుగా మారాయని వారు ఫిర్యాదులో వివరించారు.ఈ విషయంపై పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు 2020 సంవత్సరంలో,2022 సంవత్సరంలో రెండు దఫాలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ క్రమంలో 2020 సంవత్సరంలో అప్పటి లక్కిరెడ్డిపల్లి తహసిల్దార్ తో పాటు గ్రామ విఆర్ఓ గంగమ్మ గ్రామానికి వచ్చి దారి ఏర్పాటు చేస్తామని చెప్పిన అధికారులు మాకు దారి లేకుండా చేసిన బాబా ఫక్రుద్దీన్ తో మాట్లాడి తిరిగి చూడకుండా వెళ్లిపోయారని వారు ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు.అంతేగాక బాబా ఫక్రుద్దీన్,మల్లి అనే వ్యక్తులు పొలాల వద్దకు వెళ్లేందుకు దారి లేకుండా మూసివేయడంతో 50 ఎకరాల పొలాలు బీళ్ళుగా మారడమే కాకుండా కుర్నూతల,రెడ్డివారి పల్లి,దేవలంపల్లి గ్రామాలకు చెందిన పలువురు పశువులు,మేకలు,గొర్రెలు మేపుకునే వారికి కూడా దారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో వివరించారు.జిల్లా ఉన్నతాధికారులు దారి సమస్యపై విచారించి పొలాల వద్దకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేసి గత 5 సంవత్సరాలుగా బీళ్ళుగా ఉన్న భూములను సాగులోకి వచ్చేలా చూడాలని కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లె,అగ్రహారం లకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కు అందజేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి మహానాడు పసుపు పండగ

మహానాడుకు అంచనాలకు మించి హాజరయ్యే అవకాశం

సమాచార శాఖ మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహానాడు పసుపు పండగ మంగళవారం నుంచి 3 రోజులపాటు కడపలో నిర్వహిస్తున్నట్లు సమాచార శాఖ మంత్రి కొల్లు పార్థసారథి తెలిపారు. సోమవారం మహానాడు ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ గెలిచిన తరువాత రాయలసీమలోని కడప లో మహానాడు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆహ్వానించిన వారందరూ హాజరవుతారని చెప్పారు. బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహానాడు పండుగ కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్, మేము కట్టుబడి ఉన్నామని చెప్పారు. యువత భవిష్యత్తు కోసం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, విజన్ 2045 దిశా దశ నిర్దేశం బాబు చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి, వారి సంక్షేమానికి ఎటువంటి కార్యక్రమాలు చేయాలి అనే వాటిపై చర్చిస్తారని పేర్కొన్నారు. కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ పార్టీ నిర్మాణాన్ని చేసే విధంగా చర్చలు ఉంటాయని తెలిపారు. సోమవారం ఉదయం 8:30 కి ప్రతినిధుల నమోదు, ఫోటో ప్రదర్శన, రక్తదాన శిబిరం, పార్టీ జెండా ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి, మా తెలుగు తల్లి గీతంతో శుభ ప్రారంభమవుతుందని చెప్పారు. టిడిపిలో ఉంటూ మరణించిన వారికి నివాళి ఉంటుందని తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నివేదిక చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్వాగతం ఉపన్యాసం చేస్తారని తెలిపారు. చంద్రబాబు మహానాడు ప్రారంభో ఉపన్యాసం చేస్తారని చెప్పారు. పార్టీ తరపున అన్ని ఏర్పాట్లు స్థానిక నాయకులు పూర్తి చేశారని పేర్కొన్నారు. ప్రతినిధులు ప్రజలను దృష్టిలో పెట్టుకుని వసతి, భోజనము ఏర్పాటు చేశారని తెలిపారు. స్థానిక నాయకత్వం ఏర్పాట్లలో నిమగ్నమై బాగా చేశారని అభినందించారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో, మంత్రి ఎస్ఎండి ఫరూక్, నాయకులు ఆనం వెంకట్రామిరెడ్డి, దీపక్ రెడ్డి, తెలంగాణ టిడిపి మహిళా అధ్యక్షురాలు జోత్స్న పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు గుండెకాయ కూటమి ప్రభుత్వం

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

విశాలాంధ్ర - పులివెందుల : కడపలో జరగబోయే పసుపు పండగ మహానాడుకు నేటి నుండి మూడు రోజులు పాటు విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వరి, పల్లా శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం ఆయన పులివెందుల టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 29వ తేదీన జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని పులివెందుల నియోజకవర్గం నుండే 17వేలపైన జనాలు మహానాడు కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో తరలివస్తున్నారన్నారు. ఎంతోమంది నిరుపేదలను చదివించిన ఘనత నారా లోకేష్ ది అన్నారు. తెలుగుదేశం పార్టీలో హత్యలకు గురి చదివించుకునేందుకు స్తోమత లేక ఉన్నవారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని చదివించడం జరిగిందన్నారు.నారా లోకేష్ నిర్వహించిన యువ గళం పాదయాత్రతో ప్రభుత్వ అధికారం లోకి వచ్చిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష్ బాబును వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని మహానాడు కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈరోజు ప్రతి ఎకరాకు రైతులకు నీరు అందుతుంది అంటే అది చంద్ర బాబు నాయుడు ఘనత అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు రెండు శాతం కూడా పూర్తి కాలేదన్నారు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి అవుతాయని రాయలసీమ జిల్లాలో రైతులు రత్నాలు పండిస్తారు అన్నారు. ఆనాడు చంద్రబాబు హాయంలో విజన్ 2020 బాగా పనిచేసింది అని, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ను కావాలనేది చంద్రబాబు లక్ష్యమన్నారు. గ్రామాలలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. మహానాడుకు తరలి వెళ్లేందుకు గ్రామాలలో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో 20,000 మందికిభోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇవ్వాలని టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయని, 29వ తేదీ జరిగే బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నారా లోకేష్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో "మహానాడు" సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో "మహానాడు" కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఓఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి.

4లో

అది కడప నగరం. పౌరషానికి పెట్టిన కోట. రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా కడప నుంచే శ్రీకారం చుడతారు. అటు కాంగ్రెస్ నుంచి ఇటు వైసీపీ వరకు కంచుకోటగా వున్నప్పటికీ ఇప్పుడు పరిస్థితులు అందుకు భిన్నంగా మారాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో కడప రాజకీయం వేడెక్కింది. దీనికితోడు టీడీపీ మహానాడు వేడుకలకు కడప కేంద్రమైంది. వైఎస్సార్ కోటలో పసుపు మయం ముసుగేసింది. టీడీపీని కడపలో సైతం అగ్రభాగాన నిలిపేందుకు చంద్రబాబు చాణిక్య వ్యూహరచన చేశారు. అందుకు మహానాడులో నిర్ణయించే తీర్మాణాలే రాష్ట్ర భవిష్యత్తుకు, టీడీపీ పటిష్టతకు దోహదం చేస్తాయని పరిశీలకులు భావిస్తున్నారు.

- విశాలాంధ్ర బ్యూరో-కడప

మహానాడుకు వేళాయె

- నేటి నుంచి కడప నగరంలో మహానాడు
- మహానాడు ప్రాంగణం ఆకర్షణీయం
- చరిత్రలో నిలిచి పోయే విధంగా ఏర్పాట్లు
- వర్షం వచ్చినా తడవకుండా చర్యలు
- ఉక్కపోతలు లేకుండా ఏసీ, కూలర్లు ఏర్పాటు
- మూడో రోజు 5లక్షల మందితో భారీ బహిరంగసభ
- 5వేల మందితో భారీ పోలీసు బందోబస్తు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి మహానాడు 43 సంవత్సరాల తర్వాత మొట్ట మొదటి సారిగా కడప కేంద్రంగా నగరంలోని పబ్బాపురం లే ఔట్ లో మంగళవారం నుండి ఘనంగా ప్రారంభం కానుంది. ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు ఇతర ప్రాంతాల్లోనిర్వహించిన మహానాడు కంటే వినూత్నంగా, విభిన్నంగా చరిత్రలో నిలిచి పోయే విధంగా ఏర్పాట్లు చేపట్టారు. ఉమ్మడి కడప జిల్లాలో గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి ఘనవిజయం సాధించింది. వై.ఎస్.ఆర్.సి.పి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కడప నేల పై మహానాడును కనివిని ఎరుగని రీతిలో నిర్వహించి తెలుగుదేశం సత్తాను మరోసారి చాటుకోవాలని తెదేపా నాయకత్వం ఏర్పాట్లు చేపట్టింది.

4లో

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరు చొరవతో దారి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-రాయచోటి: కోడూరు మండలం చియ్యవరం గ్రామంలో 10 కుటుంబాలకు చెందిన రైతులు తరతరాలుగా తమ పొలాలకు వెళ్లే కాలిబాట దారి ఉండేది. ఈ దారికి ముందుగా ఉన్న డీకేటి భూమిని కొంతమంది ఆక్రమించుకొని కంచె ఏర్పాటు వేయడం వల్ల దారి సమస్య ఏర్పడింది. దీని పరిష్కారం కోసం సంవత్సరాలుగా ఎదురు చూసిన ఫలితం లేకపోయింది. అప్పటినుంచి పొలానికి దారి విషయమై గ్రామంలోని కొన్ని విభేదాల కారణంగా సమస్య క్లిష్టమై పరిష్కారం కాకుండా ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామస్తులు అర్జీ సమర్పించారు. ఇటీవల చియ్యవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కూడా దారి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను సదరు రైతులు అభ్యర్థించారు. పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి అత్యంత చొరవ చూపిన కలెక్టర్, జేసిలను సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో సదరు గ్రామ రైతులు కలిసి శాలువను బహుకరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డిసి రాఘవేంద్ర, చియ్యవరం గ్రామస్తులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు వేళాయె

కడప నగర శివారుల్లోని పబ్బాపురం లే ఔట్ లో దాదాపు 145 ఎకరాలలో ఈనెల 27,28 ,29 తేదీలలో రాష్ట్ర స్థాయి మహానాడు నిర్వహిస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు ఎన్ చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలు, సలహాలతో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో గత నెల రోజులుగా మహానాడు నిర్వహణ ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు ఇక్కడే బస చేసి ఏర్పాట్లను పూర్తి చేశారు.

450 మంది కూర్చునేలా బహుబలి సభా వేదిక.. సాధారణంగా మహానాడు వేదిక పై 150 మంది ప్రముఖులు ఆశీనులయ్యేలా వేదికను ఏర్పాటు చేసేవారు. అయితే కడపలో నిర్వహించనున్న మహానాడు వేదిక 450 మంది ప్రముఖులు ఆశీనులయ్యేలా మహానాడు చరిత్రలో తొలిసారిగా బహుబలి వేదికను కడప గడ్డం పై సిద్ధం చేశారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులుకు పేరు పేరున ప్రత్యేక ఆహ్వానాలు పంపారు. సుమారు 23 వేల మంది ప్రజాప్రతినిధులకువారి వారి పేర్లు, హొదాలతో ప్రత్యేకంగా పత్రికలను పంపారు.

జగన్ అడ్డాలో మహానాడు.. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో మహానాడు ఘనంగా నిర్వహించి జిల్లాలో పార్టీని మరింత పటిష్టవంతం చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. 2004 నుంచి 2019 వరకు ఉమ్మడి కడప జిల్లా వాసులు వై.ఎస్.ఆర్ ఫ్యామిలీకి అండగా వున్నారు. 2004 2009 ఎన్నికల్లో అప్పటి వై.ఎస్.ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ జైకొడితే 2014 , 2019 ఎన్నికల్లో జగన్ నేతృత్వంలోని వై.ఎస్.ఆర్.సి.పి జనం మెజార్టీ సీట్లను కట్టబెట్టారు. అయితే 2024 లో మాత్రం ఉమ్మడి కడప జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకుగాను 7 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. మహానాడు ను ఈసరి రాయలసీమలో నిర్వహించాలనుకుటుండగా, కడప జిల్లా సరైనదని నిర్ణయించుకొని ఆ మేరకు ఇక్కడ మహానాడు నిర్వహిస్తున్నారు.

కడప వేదికగా తెదేపా మహానాడు సంబరం మంగళవారం అవుతుంది. తెదేపా అధినేత ఎన్ చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం సాయంత్రానికి చేరుకోనున్నారు. ఇప్పటికే మంత్రులంతా తరలి వచ్చారు. రాయలసీమ వాసుల ఆకాంక్షలు నెరవేర్చేలా కడపలో మహానాడు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు, మంత్రులు పేర్కొంటున్నారు.

మూడు రోజులు కడపలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాత్రికి కడపకు చేరుకోనున్నారు. ఇక్కడి నుంచే మూడు రోజుల పాటు పరిపాలన సాగించనున్నారు. ఒక వైపు పసుపు పండుగ, మరో వైపు పరిపాలన బాధ్యతతో చంద్రబాబు పూర్తిగా బిజీగా గడపనున్నారు. ఈ నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం అధికార యంత్రాంగం కడపలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మహానాడు మూడు రోజుల అజెండా.. మహానాడు మూడు రోజుల అజెండా కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. ఈ అజెండాలోని అంశాలను చర్చించడంతోపాటు ఆమోదిస్తారు. మొదటి రోజు మంగళవారం ప్రతినిధుల నమోదుతో సమావేశం ప్రారంభం అవుతుంది. ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరం ప్రారంభిస్తారు. 10.30 జ్యోతి ప్రజ్వలన అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీరామారావు విగ్రహానికి పుష్పాంజలి నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం 11.30 గంటల నుంచి 12.15 గంటల వరకు జాతీయ అధ్యక్షులు ఎన్ చంద్రబాబునాయుడు ప్రారంభోపన్యాసం చేస్తారు. భోజన విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం జాతీయ అధ్యక్షుల వారి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు తొలి ఏడాదిలో ప్రభుత్వ ఘన విజయాలు, 3.30 గంటల నుండి 4 గంటల వరకు శరవేగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం 4 గంటల నుండి 4.30 గంటలవరకు ప్రజా రాజధాని అమరావతి... అభివృద్ధి వికేంద్రీకరణకు అడుగుల పై చర్చ వుంటుంది. అలాగే సాయంత్రం 6.30 గంటల నుండి 7 గంటల వరకు శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు పై చర్చ, 7 గంటల నుండి 7.30 గంటల చంద్ర విజన్ తో సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తారు.

2వ రోజు బుధవారం ఉదయం 9.30 గంటల నుండి 10.20 గంటల వరకు యుగ పురుషుడు ఎన్టీఆర్ గారికి ఘన నివాళులర్పిస్తారు.10.30 నుండి 11.30వరకు మౌళిక సదుపాయాల అభివృద్ధి..కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు, 11.30 గంటల నుండి 12 గంటల వరకు పేదరికం లేని సమాజం పి. 4 సంకల్పం, 12.00 గంటల నుండి 12.30 గంటల వరకు సాకారమైన విజన్ 2020.. స్వర్ణాంధ్ర ఏ 2047 సాధన దిశగా చర్చ వుంటుంది. భోజనం అనంతరం 2.30 గంటల నుండి 3 గంటల వరకు విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు పై చర్చ, 3 గంటల నుండి 3.30 గంటల వరకు ప్రజా పాలన పై వై.సీపీ విష ప్రచారం, 4 గంటల నుండి 5 గంటల వరకు అధ్యక్షుల వారి ఎన్నిక - ప్రమాణం - అభినందనలు పై చర్చ వుంటుంది.

3వ రోజు.. ఉదయం 9గంటల నుండి10 గంటల వరకు యుగ పురుషుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి. మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు బహిరంగ సభ నిర్వహిస్తున్నారు.

5 లక్షల మందితో మహానాడు.. కడప మహానాడులో మూడవ రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. 27,28 తేదీలలో ప్రతినిధుల సభ , వివిధ తీర్మాణాల పై చర్చ ఆమోదం తెలప నుండగా, 29న బహిరంగ సభ నిర్వహించనున్నారు. హాజరు కానున్నారని నాయకులు పేర్కొన్నారు. బహిరంగ సభతో మహానాడు ముగుస్తుంది.

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆశలు చిరుగరించేనా.. కడప జిల్లాలో ఉక్కుకర్మాగారం కల గానే మిగిలింది. దాదాపుగా రెండున్నర దశాబ్దాలుగా ఉక్కుకర్మాగారం ఏర్పాటు అవుతుందని జల్లా వాసులతో పాటు రాయలసీమ వాసులు ఎదురు చూస్తూ వస్తున్నారు. ఉక్కకర్మాగారం నిర్మాణానికి ముగ్గరు ముఖ్యమంత్రులు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ చంద్రబాబు నాయుడు, వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపనలకు పరిమితం అయ్యాయి. మహానాడు వేదిక మీదుగా చంద్రబాబు ఉక్కుకర్మాగారం నిర్మాణం విషయం ప్రకటిస్తారని జిల్లా వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

5వేల మందితో భారీ పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహానాడు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామన్నారు. 5 వేల మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సింహ భాగం ట్రాఫిక్ కంట్రోల్, పార్కింగ్ కు వినియోగిస్తామన్నారు. ట్రాఫిక్, పార్కింగ్, ప్రోగ్రాంకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా కమాండ్ కంట్రోల్ నిఘా ద్వార అత్యాధునిక టెక్నాలజీ ద్వార ట్రాఫిక్ క్లియరెన్స్ చేపడుతామన్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ క్లియరెన్స్ చేస్తామన్నారు. 13ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తద్వారా ట్రాఫిక్ రద్దీని తెలుసుకొని ట్రాఫిక్ క్లియరెన్స్ కు మొబైల్ క్లియర్ పార్టీ, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేశామన్నారు. 15మంది ఐపిఎస్ అధికారులు, 30మంది అడిషనల్ ఎస్పీలు, 60మంది డిఎస్పీలు, 200 మంది సిఐలు, ఎస్ఐలు బందోబస్తులో వుంటారన్నారు.

పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణం పై దృష్టి, రెండవ రోజు కూటమి ఏడాది విజయాల పైచర్చ, మూడవ రోజు 5 లక్షల మందితోభారీ బహిరంగసభ నిర్వహిస్తొన్నారు. సంక్షేమం, అభివృద్ధి పై 14 ముసాయిదా తీర్మాలు వుంటాయన్నారు. రాయలసీమ అభివృద్ధి పై ప్రత్యేక చర్చ వుంటుందన్నారు.

తెలుగుదేశం పార్టీ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

- ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కడపలో ఈ నెల 27, 28, 29 తారీఖులలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర 43 వ మహనాడు చరిత్రలో నిలిచిపోతుందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. సోమవారం తిరుపతి నుంచి రైల్వేకోడూరు మీదుగా రోడ్డు మార్గాన కడప మహనాడు కు పోతూ మాజీ సర్పంచ్ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సౌమ్యులు మలిశెట్టి మురళీధర్ గౌడ్ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనతో రాష్ట్ర అభివృద్ది చతుర్ముఖ వ్యూహంతో కొనసాగుతుందన్నారు. రాష్టానికి కంపెనీలను తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తనయులు ఐటి కమ్యూనికేషన్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అహర్నిశలు శ్రమిస్తుంటే ఆరాచక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేయడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై విషం చిమ్మడానికి, అబివృద్దిని చూసి ఊర్వలేక అడ్డుకోవడానికి జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పల్నాడు ఏరియాలో తెలుగుదేశం పార్టీ నేతలను వైసిపి దుర్మార్గులు హత్య చేసి భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వైసిపి అధికారం కోల్పోయిన హత్యా నేరాలను మానలేదన్నారు. ఇక వైసిపి ఆగడాలను సాగనివ్వం ఎదుర్కొంటాం హత్యా నేరాలను, భూ కబ్జాలను వెలికి తీస్తాం అని హెచ్చరించారు. ప్రభుత్వంలోని వైసిపి కోవర్టులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. రాయలసీమ ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు నవీన్ నార్జాల హేమరాజ్ విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కు శాలువా కప్పి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి కృష్ణంరాజు, సూరపురాజు సుబ్బరాజు, పుల్లెల రమేష్ బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చలపాటి హరినాద్, అండమాన్ నికోబార్ ఇంఛార్జి మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులు మాధవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

"మహానాడు" నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు : 9121100531(కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్డీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్న దృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా , ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

అంజుమన్ కమిటీ సభ్యుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంజుమన్ కమిటీ సభ్యుల ఎంపిక విశయంలో పారదర్శకతను పాటించాలని ముస్లిం పెద్దలు పేర్కొంటున్నారు. ప్రొద్దుటూరు అంజుమన్ కమిటీ సభ్యుల ఎంపిక విశయంలో పట్టణంలోని 12మసీదుల నుండి 27మందిని ఎంపిక చేయాల్సి ఉందన్నారు. అంజుమన్ కమిటీ సభ్యులుగా ఉండాలంటే 5పూటల నమాజ్, హజ్, ఉమ్రా చేసిన వారికి ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం అలా కాకుండా మసీదులో నమాజ్‌కు రాని వారిని ఎంపిక చేసేందుకు రాజకీయ నాయకుల జోక్యం సరికాదు అన్నారు. ముస్లిం సమాజానికి మేలు జరగాలంటే అంజుమన్ కమిటీ ఎంపిక విషయంలో రాజకీయ జోక్యం తగదని పట్టణంలోని ముస్లిం పెద్దలు కోరుతున్నారు.

గుండెపోటు ఉపాధి కూలి మృతి

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని రాచపల్లి పంచాయతీ చెందిన టేకురు రెడ్డన్న (69) అని వ్యక్తి గుండె పోటు తో సోమవారం మృతి చెందినట్లు ఏపీవో పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు మాదిరే ఈ సోమవారం కూడా ఉపాధి పనికి వెళ్లి అక్కడ కాలవలో పూడుకతీత పనులు చేసి తిరిగి ఇంటికి తనతోపాటు కూలీలందరు వస్తూ ఉండగా మార్గ మధ్యలోకి రాగానే ఒకసారిగా గుండెపోటు రావడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తోటి ఉపాధి కూలీలందరూ మృతిని ఇంటి వద్దకు తీసుకువచ్చారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలి

సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నిరసన

విశాలాంధ్ర-మదనపల్లె: విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం మదనపల్లి సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగిస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ ఆపుతామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు మస్తాన్, చలపతి నాయుడు, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గం, పట్టణ నాయకులు ముభారక్ , తిరుమల , దేవా, వాసు,సంజీవా, రాధా, జానకి,సంజీవ,పోతులప్ప, కృష్ణప్ప, పాల్గొన్నారు

ఘనంగా తైక్వాండో ప్రతిభా కలర్ బెల్ట్స్ ప్రదానోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక ఉర్దూ మెయిన్ పాఠశాల నందు తైక్వాండో కోచ్‌లు షేక్. ఇర్ఫాన్, షేక్ రుక్సానా ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన తైక్వాండో శిక్షణలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు కలర్ బెల్ట్స్ ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ల పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. విజయలక్ష్మీ మరియు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు),వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షుడు యస్.యం.డి. ఇలియాస్ బాషాలు పాల్గొని మాట్లాడుతూ.. " ప్రతి సంవత్సరం కడప పట్టణం నందు తైక్వాండో నందు విద్యార్థులకు మంచి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కోచ్ లు ఇర్ఫాన్, రుక్సానా ల కృషి అభినందనీయమని , తైక్వాండో శిక్షణ వలన విద్యార్థులలో బలం, చురుకుదనం, వేగం, సమన్వయ అభివృద్ధి తో పాటు ఆత్మరక్షణ కళ కూడా అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.. నేడు ఎక్కువ మంది విద్యార్థులు శారీరక శ్రమకు దూరం గా, సెల్ ఫోన్ ఆటలకు బానిసలు గా తయారు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఆటలో పాల్గొని శరీర దృఢత్వాన్ని కలిగి ఉండాలని,తద్వారా మెదడు, మేధస్సు రెండు ఎంతో వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. చివరి లో తైక్వాండో శిక్షణ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలర్ బెల్ట్స్ లను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్ టి యు ప్రొద్దుటూరు రీజియన్ కన్వీనర్ సలీం, తైక్వాండో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాయచోటి మండల తాసిల్దార్ నరసింహ కుమార్ అన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్ర మంలోతాసిల్దార్ పాల్గొన్నారు. మండల పరిధిలోనిఅబ్బవర, కాటిమానకుంట (వరిగ విలేజ్) మాసాపేట, రాయచోటి, ఎండపల్లి,శిబ్యాల, చిన్న ముక్క పల్లి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను స్వీకరించి పరిశీలించి న మండల తాసిల్దార్ వెంటనే చర్యలుతీసుకోవాలనితనకింది స్థాయి అధికారులు రెవిన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్స్, వీఆర్వో లను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో జరిగే మహానాడు విజయవంతం చేయండి

-అభివృద్ధిని ఓర్వలేకే టిడిపి నాయకులపై దాడులు -దోచుకోవడం.. దాచుకోవడం వైసీపీ నైజం..
-రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు ఆశయం -నరేంద్ర మోడీ సహకారంతో ఇచ్చిన హామీల అమలు
-విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి దోచుకున్న ఘనత వైసీపీకి దక్కితే.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అసాధ్యమైన హామీలను నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలులో చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు అన్నారు. సోమవారం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక టిడిపి నాయకులు పై వైసీపీ దాడులకు పాల్పడుతోందన్నారు. గత వైసిపి ప్రభుత్వం టిడిపి కార్యకర్తలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. అయినప్పటికీ వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం భయపడలేదన్నారు. గతంలో సైకిల్ యాత్ర చేస్తున్న ఓ నాయకుడిని పుంగనూరు వద్ద గుడ్డలు విప్పి తీవ్ర అవమానం చేసినప్పటికీ నేడు అధికారంలోకి రావడంతో అదే ప్రాంతం నుండి సైకిల్ యాత్ర చేపట్టి మహానాడు కార్యక్రమానికి వస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమించడం జరుగుతుందన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండింటిని సమతుకంతో అమలు చేస్తూ రాష్ట్ర రాజధానికి నూతన రూపురేఖలను తీసుకురావడం జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు అధికారంలో లేకపోయినప్పటికీ టిడిపి నాయకులు పై దాడులు చేస్తున్నారన్నారు. వీటన్నిటిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం సరియైన సమయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటారన్నారు. ప్రధానంగా మంగళవారం నుండి కడప గడ్డపై మూడు రోజులు పాటు జరిగే మహానాడు కార్యక్రమాన్ని నియోజవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ విజయనగరం ఎంపీ కలి శెట్టి అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కోసం పని చేయాలని తెలిపారు. ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కడప జిల్లాలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఇప్పటికే అన్ని మండలాల నాయకులకు, కార్యకర్తలకు జన సమీకరణ పై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీ అప్పలనాయుడును జగన్మోహన్ రాజు తొలిసారి రాజంపేటకు రావడంతో ఆయనను ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.ఈ సమావేశంలో మాణిక్యాలరావు, మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర -రాజంపేట: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అమర హాస్పిటల్ నేతృత్వంలో డాక్టర్ గురజాల వెంకటేష్, పి లోకేష్, తిరుమలేష్ లు పలువురికి రక్త పరీక్షలు నుంచి వారికి పలు వైద్య సలహాలు సూచనలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రధానంగా హృదయ సంబంధిత వ్యాధులకు ఈసీజీ, ఆర్తో, పలు చికిత్సలు నిర్వహించారు. అనంతరం డాక్టర్లకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు వారికి శాలువా,మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు రమణారెడ్డి, శివరామరాజు, పాలకొండ రాయుడు, రెడ్డయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, నంద కిషోర్, వేణుగోపాల్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మడితేటమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని మడితాడు పంచాయతీ కుట్టుకిందరా చపల్లి ముందు భాగంలో వెలిసి ఉన్న మడితేటమ్మ తిరుణాల మహెూత్సవం సందర్భంగా సోమవారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు హెూమాలు మహా మంగళహారతి శాస్త్రీయంగా పట్టు వస్త్రాలు సమర్పించడం వంటి అనేక కార్యక్రమాలు మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా తిరుణాల మహెూత్సవాన్ని ఆలయ నిర్వాహకులు కార్యక్రమాలను చేపట్టారు,రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో చాందిని బండ్లు కట్టి మొక్కలు తీర్చుకుంటారు, మండలంలోని ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించి,తిరుణాల మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయం పుడమి తల్లికి నైవేద్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం పరిధిలోని మడితాడు గ్రామం లోని మడితాడు వి ఒ, మూడు నందు ఖరీఫ్ ప్రణాళిక, పి యం డి ఎస్ విధానం, నవ ధాన్యలు సాగు వంటి అంశాలు పైన ర్యాలీ చేసి, గ్రామ సమాఖ్య సంఘకార్యాలయం నందు అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో యూనిట్ ఇంచార్జి వివరిస్తూ రసాయనిక పురుగు మందులు వాడి, నేడు భూమి నిస్సా రం అయిందని వాన పాములు భూమి లో మీటర్ లోతు లోకి వెళ్ళాయని తిరిగి భూమి పై బాగానికి తేవాలంటే ఘన, ద్రవ జీవామృతాలు వాడాలని, అలాగే ఇరవై నుండి ముప్పై రకాలు నవ ధాన్యలు పియండిఎస్ విధానం లో వేయడం వలన నిద్ర అవస్థలో ఉన్న వాన పాములు మరల అభివృద్ధి చేసినట్లు అవుతుందని, తద్వారా భూమికి కావలిసిన పోషకాలు అందుతాయని, దీని వలన కలుపు రాకుండా భూమి కోతకు గురి కాకుండా పచ్చ రొట్టె ఎరువులు గా ఉపయోగపడతాయాన్ని వివరించారు. అనంతరం గత రెండు సంవత్సరాలనుండి పియండి ఎస్ విధానంలో ఎటువంటి రసాయనిక పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసే సాయిబ్ ఫీర్, ఇద్దరు రైతులు కు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఇందులో ఎన్‌యఫ్ఐలు నవీన్, కోటేశ్వరరావు, వెంకట్, విఒఏ రమణమ్మ, యం రామ్మోహన్ యంసిఏ, ఐసిఆర్‌పిలు శివరాం ప్రసాద్, రామచంద్ర, మెహరాజ్, మహిళసంఘం సభ్యులు పాల్గొన్నారు.

29న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - సుండుపల్లె : యర్రపురెడ్డి సుబ్బారెడ్డి, యర్రపురెడ్డి లక్ష్మీ దేవమ్మల జ్ఞాపకార్థం సుండుపల్లి మండల కేంద్రంలోని వెలిసిన ఆరెమ్మ దేవాలయ ప్రాంగణంలో ఈనెల 29న వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. కంటిచూపు సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయబడునని కంటి ఆపరేషన్ చేయించుకుని రోగులకు ఉచిత బస్సు సదుపాయం కల్పించామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి పేర్కొన్నారు.

మహానాడును విజయవంతం చేయండి: ప్రభుత్వ చీఫ్‌విప్

విశాలాంధ్ర-తొండూరు: కడప నగరంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహానాడును విజయ వంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జివి ఆంజే యులు కోరారు. తొండూరులో మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన టిడిపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో తొలిసారిగా మహానాడు నిర్వహిస్తున్నార న్నారు. మహానాడు గురించి ఆయన దశదిశ నిర్దేశించారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకులు మారెడ్డి జయభారత్‌రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీని ఆదాయాల బాట పట్టిస్తాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం :వాల్మీకి పురం మార్కెట్ కమిటీని ఆదాయాల బాట పట్టిస్తామని తెదేపా సీనియర్ నాయకుడు కంభం నిరంజన్రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, తెదేపా సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చైర్మన్లతో కలిసి భవిష్యత్తులో చేపట్టబోయే పనులపై చర్చించారు. అనంతరం నిరంజన్రెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తేదిన మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సహకారం, సూచనలతో మార్కెట్ కమిటీలకు ఆదాయం వనగూరే విధంగా చర్యలు తీసుకోనున్నామన్నారు. త్వరలోనే వాల్మీకిపురం మార్కెట్ యార్డులో గొర్రెల సంతను ఏర్పాటు చేస్తామని, అలాగే ఏ మార్గాల్లో ఆదాయాలు వస్తాయో పరిశీలించి, దిశగా నూతన కమిటీ అడుగులు వేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారమైతే ఇవ్వరు.. మహానాడుకు ఖర్చులో వెనుకాడరు

-చంద్రబాబు తీరుపై తులసిరెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-వేంపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. పరిహారమైతే ఇవ్వరుగానీ మహానాడుకు ఖర్చు చేయడంలో వెనుకాడరని ఆయన ఎద్దేవా చేశారు. వేంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా వేలాది మంది రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. దిగుబడి చేతికందే సమయంలో ఈదురుగాలులు రైతన్నలను కోలుకోలేని దెబ్బతీశాయన్నారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతంలో నాలుగు దఫాలుగా వీచిన పెనుగాలుల దాటికి సుమారు 10వేలకు పైచిలుకు హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. సుమారు 13వేలకు పైగా రైతులు పంటలను కోల్పోయారన్నారు. పంట నష్టం జరిగిన సమయంలో నెలలోపు పరిహారం ఇస్తామని, అది కూడా హెక్టారుకు రూ.30వేలు చొప్పున అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేశారన్నారు. ఇప్పటికి రెండు నెలల కాలం గడిచిపోయిందని, ఇంత వరకు రైతులకు దిక్కూదివానం లేకుండా పోయిందన్నారు. పరిస్థితి ఇలావుంటే మహానాడుకు ఇంత ఖర్చు అవసరమా అని ఆయన ప్రశ్నించారు.టిడిపి నాయకులు మహానాడు కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ దుబారా చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి టిడిపి నాయకులకు 13 ప్రశ్నలు సంధించారు.

వైభవంగా సత్తెమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-వాల్మీకిపురం : మండలంలోని గండబోయనపల్లె పంచాయతీలో గత రెండు రోజులు నుంచి జరుగుతున్న సత్యమ్మతల్లి జాతర మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి జాతర సందర్భంగా సోమవారం తెల్లవారి జామున శాలివాహనులు బంకమట్టితో తయారు చేసిన సత్యమ్మ తల్లి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం నడివీధి గంగమ్మ వద్దకు చేరుకోగానే పెద్ద ఎత్తున గ్రామ మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. తదుపరి భక్తిశ్రద్ధలతో తమతమ ఇండ్ల వద్ద నుంచి దీలు బోణాలను తీసుకుని మంగళ వాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించుకున్నారు ౼ ఈ కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు ఉత్తేజ్స్వామి, ఆలయ ధర్మకర్త పులి సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్కటి జీవనశైలితోనే రక్తపోటును నియంత్రించవచ్చు

విశాలాంధ్ర-వాల్మీకిపురం : చక్కటి జీవన శైలిలో రక్తపోటును (బీపీ)ని నియంత్రణ చేసుకోవచ్చునని ఆరోగ్య వైద్యాధికారి మహమ్మద్రఫి అన్నారు. ప్రపంచ రక్తపోటు అవగాహన పక్షోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని చింతపర్తి పంచాయతీ కోటపల్లె గ్రామంలో సోమవారం రక్తపోటుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన గ్రామస్థులను ఉద్దేశించి మహమ్మద్రఫి మాట్లాడుతూ జీవనిశైలిలో మనం కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అధికమించవచ్చునని సూచించారు.

గ్రంథాలయాలను ఆధునీకరణ చేస్తాం

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప పట్టణంలోని గ్రంథాలయాలను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు సోమవారం తనిఖీ చేయడం జరిగినది. కడప పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం,ఓం శాంతి నగర్‌లోని మహిళా గ్రంథాలయంను సందర్శించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిభిరంలోని విద్యార్థులతో ముచ్చటించారు. వేసవి విజ్ఞాన శిభిరంలో నేర్చుకొన్న విషయాలను పిల్లలు చెప్పడం జరిగినది. అలాగే రెఫరెన్సు సెక్షన్‌లో కానిస్టేబుల్‌కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల యువతతో మాట్లాడం జరిగినది. విద్యార్థులకు కావసిన పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు ఇంకా కావాల్సిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కార్యదర్శి యస్ అమీరుద్దీన్‌కి చెప్పడం జరిగినది. నూతన భవన నిర్మాణానికి ప్రస్తుతం కోటి రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినది. పాఠకులకు కావలసిన అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవన ఏర్పాటు జరుగుతుందని ఆయన తెలియజేసారు. మహిళా గ్రంథాలయంలో ఉన్న పాఠకుల అభిప్రాయాలూ, సూచనల మేరకు తగిన చర్యలు తీసుకుంటాన్నారు. గ్రంథాలయాలకు సంబందించిన అన్ని వివరాలతో కూడిన వెబ్ సైట్, విద్యార్థులు,యవత,నిరుద్యోగులు ,మహిళలు, ఉద్యోగులతో వారి అభిప్రాయం మేరకు కొత్త పుస్తకాల కొనుగోలులో ప్రధమ ప్రాధాన్యత తీసుకోబడునని గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ జి.కోటేశ్వరరావు తెలిపారు.6 జిల్లాలోని అన్ని లైబ్రరీలకు శిక్షా ఫౌండేషన్ వారి సౌజన్యంతో కంప్యూటర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తో మాట్లాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దిన్, అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జి, నవాబ్ జాన్, జేమ్స్, మనోహర్ రావు, గౌస్, రమణ, శేఖర్ రెడ్డి పదవిరమణ చేసిన ఉద్యోగులు యస్.రంగనాథ్, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బ్రహ్మంగారి ఆలయ పిట్ పర్సన్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నాయుడును, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులను వారి నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చిత్రపటాన్ని కాలజ్ఞాన జీవి తచరిత్రను పుస్తకాన్ని స్వాములవారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారికి బ్రహ్మంగారి చరిత్ర గురించి వివరించి ఆలయం అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు కావాలని భూత భవిష్యత్తు వర్తమానకాలాన్ని తెలియజేసిన మహా కాలజ్ఞాని ఆలయం అభివృద్ధికి అందరు సహకరించాలని వారికి సూచిం చారు. ఆలయానికి ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమవంతు సహకారం చేస్తామని వారన్నట్లు తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన

బాలికా సంరక్షణ పథకం ఉందా? లేదా?

విశాలాంధ్ర - నందలూరు : తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఎల్ఐసి సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 26వ తేదీ మే నెల 2016లో అట్టహాసంగా అంగన్వాడీ సెంటర్లలో సమావేశాలు ఏర్పాటు చేసి బాలికా సంరక్షణ పథకం కింద ఒకరు లేక ఇద్దరు బాలికలు ఉన్నటువంటి కుటుంబాల వారు అర్హత కలిగి ఉండాలని, బాలికలను ఇంటర్మీడియట్ వరకు చదివించాలని 2005, తరువాత బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలని తొమ్మిదవ తరగతిలోనే చేరగానే బ్యాంకు ఖాతా నెంబరు సంబంధిత సిడిపిఓకి అందజేయాలని కలిగి ఉంటే పొందే లాభాలు ఒక బాలిక ఉన్న కుటుంబంలో 20 సంవత్సరాలు నిండిన వెంటనే ఒక లక్ష రూపాయలు ఇద్దరు బాలికలు ఉన్న కుటుంబంలో ఒక్కొక్క బాలికకు 30 వేల రూపాయలు లబ్ది చేకూరుస్తామని సూచించారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ధృవపత్రాలు కూడా పంపిణీ చేయడం జరిగింది, ప్రస్తుతం ఈ పథకం కింద అర్హులైన వారికి ఎటువంటి సమా చారం లేదు. ఈ విషయాన్ని లబ్ధిదారులు పలుమార్లు సిడిపిఓ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లగా వారు ఈ విషయాన్ని పై అధికారు లకు తెలియజేశామని చెబుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, అధికారులు, హైదరాబాదు ఎల్ఐసి వారు చొరవ తీసుకొని అర్హులైన లబ్ధిదారుల కాలం తీరిన బాండ్లకు పరిహారం చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

ముఖ్యమంత్రి గారూ..

కడప జిల్లా సమస్యల మీద దృష్టి పెట్టండి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి మాట్లాడుతూ ఒక వైపు కడప జిల్లాలో మహా నాడు నిర్వహిస్తూ మరొక వైపు టిడిపి కడప జిల్లాకు అన్యాయం చేస్తోందని విజయజ్యోతి ధ్వజమెత్తారు. జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా బద్వేల్ నియోజకవర్గం సగిలేరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా బద్వేల్ చెరువుకు నీరు చేరేలా ఏర్పాట్లు చేయాలి. సోమశిల లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా 1 టీఎంసీ నీరు బద్వేల్ చెరువుకు అందించాలి. బద్వేల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. పోరుమామిళ్ల ప్రధాన రోడ్డు పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలి. జమ్మలమడుగు నియోజకవర్గం విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఏర్పాటు కావలసిన ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. స్టీల్ ప్లాంట్ పనులను తక్షణమే ప్రారంభించాలి. కడప అసెంబ్లీ నియోజకవర్గం కడప-రాజంపేట మధ్య ఐటీ కారిడార్ను అభివృద్ధి చేయాలి. కడప నుండి ముంబై, ఢిల్లీ, బెంగళూరు వరకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయాలి. కడప విమానాశ్రయంలో నైట్ ల్యాండింగ్కు అనుమతి ఇవ్వాలి. కడప - రాజంపేట - కోడూరు - రేణిగుంట జాతీయ రహదారి పనులు మొదలు కాలేదు.వేగంగా పూర్తిచేయాలి. కమలాపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు వెంటనే ప్రారంభించాలి. మైదుకూరు నియోజకవర్గం కేపీ ఉల్లిపాయల కొనుగోలు కేంద్రాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. రాజోలు డ్యామ్ పనులను వెంటనే ప్రారంభించాలి. మైదుకూరు టౌన్లో ఆటోస్టాండ్, కూరగాయల మార్కెట్ స్థలం ఏర్పాటు చేయాలి. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి టౌన్ పరిధిలో రహదారి పనులు పూర్తిచేయాలి. ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రొద్దుటూరు పట్టణంలో నిలిచిపోయిన పారిశుధ్యము, మంచినీటి కొళాయి పైపులు, పురపాలక సంఘ కూరగాయల మార్కెట్ తదితర పనులను పునరుద్ధరించి పట్టణ అభివృద్ధి చేయాలి. అంతేకాకుండా, కడప జిల్లా అభివృద్ధికి సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెండింగ్లో ఉన్న పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమీక్షించి, మహానాడులో పైన పేర్కొన్న వాటిలో కనీసం కొన్నింటినైనా పరిష్కరించాలని విజయజ్యోతి కూటమి ప్రభుత్వానికి సూచించారు. ఈసమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా చైర్మన్ సంజయ్ కాంత, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నీలం, ఓబిసి జిల్లా చైర్మన్ చిన్న కుల్లాయప్ప, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్ నగర మైనార్టీ అధ్యక్షులు ముబారక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సుశీల్ కుమార్, పాలగిరి శివ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

అంజన్న సేవలో మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం పంచాయతీ పరిధిలో వెలసిన గండి క్షేత్రంలో సోమవారం మంత్రి అచ్చెన్నాయుడు వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 27, 28, 29వ తేదీలలో కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన గండి క్షేత్రంలో వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రికి వేంపల్లి తెలుగుదేశం పార్టీ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు నందిపల్లి రామగంగి రెడ్డి, గోటూరు నాగభూషణం, మహబూబ్ షరీఫ్, శివయ్య, టిడిపి యూత్ వేణుగోపాల్ రెడ్డి గంగాధర్ రెడ్డి భాస్కర్‌లు ఘన స్వాగతం పలికారు.

యోగాంధ్ర శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల పరిషత్ సభాభవనంలో సోమవారం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నంలో జూన్ 21న నిర్వహించబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర 2025"పేరుతో యోగా మాసం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, హై స్కూల్ పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

చట్టానికి కట్టుబడి శాంతి భద్రతలు కాపాడుతాం: ఎస్ఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అది చేస్తా ఇది చేస్తానని చెప్పడం కంటే చేసి చూపడమే నా నైజమని రైల్వేకోడూరు నూతన ఎస్ఐ వి లక్ష్మిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్ఐగా భాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు రాజంపేట అర్బన్ ఎస్ఐగా పని చేస్తూ బదిలీపై వచ్చి రైల్వేకోడూరు ఎస్ఐ గా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలను అదుపులోకి తీసుకువస్తామన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



విశాలాంధ్ర-పులివెందుల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సింహాద్రిపురం ఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఆయన స్థానిక మండల పరిషత్ సభాభనంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామం, ధ్యానం, యోగా వంటి కార్యక్రమాలు సగటు మనిషికి ఎంతో దోహదపడతాయన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని విశాఖలో జూన్ 21వ తేదీన యోగా కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతున్నారన్నారు. మంగళవారం నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు అంటే నెలపాటు యోగా శిక్షణా తరగతులు ఉంటాయని తెలిపారు.

మండల స్థాయి యోగా శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-చెన్నూరు : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో మండలంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ కిరణ్ మోహన్‌రావు తెలిపారు. సోమవారం మండల సభాభవనంలో శిక్షణా తరగతులు జరిగాయి. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యోగా శిక్షణా తరగతులు నెల రోజుల పాటు జరుగుతాయని అందులో భాగంగా మండలంలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం నుంచి సభాభవనం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో ప్రాథమిక స్థాయి యోగా శిక్షణ తీసుకున్న వారు ఆయా గ్రామాల్లో ప్రజలకు శిక్షణ ఇవ్వాలని నెల రోజుల తరువాత శిక్షణ పొందిన వారు రాష్ట్రంలోని విశాఖపట్నంలో జూన్ 21వ తేదీన నిర్వహించబోయే ప్రపంచ యోగా దినోత్సవానికి కొంత మంది హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తో రాష్ట్రం సర్వనాశనం

పర్చూరు ఎమ్మెల్యే
ఏలూరు సాంబశివరావు

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రాన్ని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు (2014-19) స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీసుకువస్తే ఆ తరువాత అబద్ధపు హామీలతో వచ్చిన (2019-24) వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని జరగబోయే పసుపు పండుగను సమిష్టి కృషితో మహానాడును జయప్రదం చేద్దామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, కమలాపురం నియోజకవర్గ అబ్జర్వర్ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 29న కడప నగరంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు చెన్నూరు మండలం నుండి తరలివచ్చే ప్రజలు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా తీసుకోవాల్సిన విధి విధానాలను తెలిపారు. టీడీపీకి కంచుకోట లాంటి మండలంలో ఏ మేరకు మండల, గ్రామస్థాయి నాయకులు, బూత్ కమిటీ సభ్యులు ఈ రెండు రోజుల్లో ఎలా పనిచేయాలి అన్న విషయాలను గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మంచి మెజారిటీ సాధించిన మండలాల్లో చెన్నూరు కూడా ఒకటని ఆ పట్టు మరింత గట్టిగా నిలబడాలంటే ఇదే సమయం అన్నారు. కాగా పసుపు పండుగ మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో జరుగుతుందని ఇది జిల్లాకు వరమన్నారు. ఈ పండుగ విజయవంతానికి ప్రతి ఒక్క నాయకుడు గట్టిగా కృషి చేయాలని ఈ మహానాడు కూడా కడప జిల్లా చరిత్రలో నిలిచే విధంగా అందరూ సహకరించాలని పార్టీ కోసం పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకోటిరెడ్డి, కెసీకెనాల్ డిసి కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), రాష్ట్ర నాయకులు మల్లికార్జునరెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, మండల ఉపాధ్యక్షుడు కుంచం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మాజీ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మీ, సీనియర్ టీడీపీ కాపు నాయకులు ఆకుల ప్రసాద్‌బాబు, టౌన్ కన్వీనర్ చలపతి, వేల్పుల సుబ్రమణ్యం, నాయకులు ఓదిన శ్రీను, మన్నూరు అక్బర్, జడ లక్ష్మీనారాయణ, చెన్నయ్య, మోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని మద్దిరెడ్డిపల్లె, తోట్లపల్లి గ్రామాలకు చెందిన కొంత మందికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం నిధులను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అందులో భాగంగానే మదిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎల్. గురవయ్యక రూ. 2లక్షల 13వేలు చెక్కును పంపిణీ చేశారు. అదేవిధంగా తోట్లపల్లి పంచాయితీ చెందిన సగిలి సురేష్‌కు రూ. 2లక్షల 40వేల చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల వారిగా గ్రామాలలో కొంతమందికి కూటమి ప్రభుత్వం నిరుపేదలకు అనారోగ్యాలకు గురై మరణాలు పొందిన వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ నిధులను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో అధికంగా మైదుకూరు నియోజకవర్గానికి తేవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు పూజ, శివ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, సీఎం రిలీఫ్ సహాయ నిధులు అందుకున్న బాధితులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: కడప గడ్డపై జరిగే మహా నాడు కార్యక్రమంతో రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి పూర్వ వైభోగం వస్తుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్లో ఉన్నటువంటి మేడా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న కడప గడ్డపై 43 సంవత్సరాల తర్వాత మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజల పాల్గొని చరిత్రలో నిలిచిపోయే విధంగా జయప్రదం చేయాలన్నారు. రాయలసీమను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకే కడప గడ్డపై మహానాడు కార్యక్రమం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను యువ నాయకుడు నారా లోకేష్ నేతృత్వంలో యువతకు పెద్దపెట్ట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శబరిమల దేవస్థానంలో

మాస పూజలలో నిత్య అన్నదానం

ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు

విశాలాంధ్ర -రాజంపేట: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, చిలమకూరు కడప జిల్లా యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్ శంకరా చార్యులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా బి.హరిప్రసాద్ ఏబీవీపీ ట్రస్టీ సభ్యులు, వై. బాలాంజనేయులు మాజి జాతీయ కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శంకరాచార్యులు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ, ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో శబరిమలకు ప్రతి నెల మాస పూజలకు వెళ్ళే భక్తులకు నీలక్కల్ సమీపంలోని నారాణం తోడు వద్ద ఏబీవీపీ అన్నదానం దగ్గర ప్రతి నెలా అన్నదానం జరుగుతు న్నదని, కనుక యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి ఒ.రాజశేఖర్ ఆడిట్ రిపోర్ట్ ను సభకి సమర్పించారు. కార్యవర్గ సమావేశానంతరం రాజంపేటకు చెందిన తేజం రవి చంద్ర ప్రసాద్ ను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభకు కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలకు గాను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.శేఖర్, కె.మాల్యాద్రి, సహాయ కార్యదర్శి నాగార్జున రాజు, కె.బ్రహ్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వాలంటీర్ కమాండర్ కేవీ స్వామి, పి.ఆర్.ఒ రవి కుమార్, నారాయణ రెడ్డి గురుస్వామి, ఎస్.ఇ.సి సభ్యులు యం.అంకయ్య ఎన్.రంగ రాజ్, మురళీ, రామచంద్ర రావు, మణికంఠ, మిత్రబృందం తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

మహానాడుపై పార్టీ మండల నాయకులతో సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : కడప మహానాడుకు బద్వేల్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎలా పాల్గొనాలి అనే అంశంపై పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. 29న కడపలో జరిగే మహానాడు భారీ బహిరంగ సభకు బద్వేల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలను సంసిద్ధం చేయాలని వారు కడప రావడానికి అన్ని ఏర్పాట్లను రితీష్ రెడ్డి సమకరుస్తారని తెలిపారు

మహానాడుకు వచ్చిన అతిధులకు సర్వం సిద్ధం

- పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహానాడు నిర్వహణను ప్రతిష్టాత్మకంగా, పార్టీ గౌరవానికి తగిన స్థాయిలో నిర్వహించేందుకు అవసరమైన ప్రతి ఏర్పాటును దగ్గరుండి పర్యవేక్షిస్తూ ముందడుగు వేస్తున్నామణి. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి లు అన్నారు. మహానాడు వేళ... కడప తెలుగుదేశం గర్వంగా నిలుస్తుందన్నారు. మహానాడు ప్రారంభానికి కొన్ని గంటల ముందు ఏర్పాట్ల తుది దశను సమీక్షిస్తూ, ప్రతి ఏర్పాటును సక్రమంగా పూర్తి చేయడాన్ని నిర్ధారించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యకర్తకు సౌలభ్యం, ప్రతి అతిథికి గౌరవం అందేలా మహానాడు ఒక చారిత్రక ఘట్టంగా నిలవాలని లక్ష్యంగా ఏర్పాట్లు జరుపుతున్నాయన్నారు.